## మృతదేహానికి నివాళులర్పించిన హరీశ్‌రావు

నారాయణరావుపేట, ఏప్రిల్ 27: మండలంలోని జక్కాపూర్ గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ బాల్‌రెడ్డి తల్లి మృతిచెందింది. మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆదివారం ఆమె మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.


బాధిత కుటుంబ సభ్యులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే హరీశ్‌రావు

## బీఆర్ఎస్‌లో చేరికల జోష్

మద్దూరు(ధూళిమిట్ట), ఏప్రిల్ 27: మద్దూరు మండలం మర్మాముల మాజీ సర్పంచ్ జంగిలి భిక్షపతితో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి సమక్షంలో ఆదివారం బీఆర్ఎస్‌లో చేరారు. బీఆర్ఎస్‌లో చేరిన భిక్షపతికి ఎమ్మెల్యే గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా జంగిలి భిక్షపతి మాట్లాడుతూ కేసీఆర్‌తోనే తెలంగాణ అభివృద్ధి చెందిందన్నారు. కాంగ్రెస్ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో విఫలమైందని విమర్శించారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ మలిపెద్ది సుమలతామల్లేశం, మాజీ సర్పంచ్ సుందరగిరి స్రవంతిపరశురాములుగౌడ్, బీఆర్ఎస్ నాయకులు జంగిలి కిష్టయ్య, మంద సుమన్, బైరగోని పశుపతి, జంగిలి మల్లేశం, చెట్కూరి రమేశ్ పాల్గొన్నారు.


ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరుతున్న జంగిలి భిక్షపతి

## రేణుకా ఎల్లమ్మ ఆలయంలో అధికారుల పూజలు

హుస్నాబాద్‌టౌన్, ఏప్రిల్ 27: హుస్నాబాద్ పట్టణంలోని రేణుకాఎల్లమ్మను ఆదివారం హుస్నాబాద్ అడిషనల్ మేజిస్ట్రేట్ కృష్ణతేజ, ఎంజేపీటీబీసీడబ్ల్యూఆర్ఈఐఎస్ సహాయ కార్యదర్శి గాజుల శ్యామ్‌ప్రసాద్ దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు వారికి మర్యాదపూర్వకంగా స్వాగతం పలికి సన్మానించి అమ్మవారి తీర్థప్రసాదాలను అందజేశారు. కార్యక్రమంలో ఆలయ ఈవో కిషన్‌రావు, అర్చకులు పరమేశ్వర్, కుమార్ పాల్గొన్నారు.


కృష్ణతేజను సన్మానిస్తున్న ఆలయ ఈవో

## స్నేహితుడి కుటుంబానికి చేయూత

జగదేవపూర్, ఏప్రిల్ 27: స్నేహితుడి కుటుంబానికి భరోసా కల్పించడంతో పాటు ఆర్థిక సాయం అందించి అండగా నిలిచారు. మండలంలోని తీగుల్ గ్రామానికి చెందిన కుద్దూస్ ఇటీవల గుండెపోటుతో మృతిచెందాడు. విషయం తెలుసుకున్న అతడి స్నేహితులు రూ.50వేలు బ్యాంకులో కుద్దూస్ కూతురుపై డిపాజిట్ చేసిన బాండ్‌ను ఆదివారం వారి నివాసంలో కుటుంబ సభ్యులకు అందించి మానవత్వం చాటుకున్నారు. కార్యక్రమంలో కుద్దూస్ స్నేహితులు భూమయ్య, పరుశరామ్, మల్లేశం, నాగరాజు, పప్పు, మహేశ్, శ్రీనివాస్‌రెడ్డి, కరుణాకర్‌రెడ్డి, జలంధర్‌రెడ్డి, ఐలయ్య ఆంజనేయులు పాల్గొన్నారు.


కుద్దూస్ కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందజేస్తున్న పూర్వ విద్యార్థులు

## 'మల్లన్న' క్షేత్రంలో భక్తుల సందడి


మల్లన్న నిత్య కల్యాణోత్సవంలో పాల్గొన్న భక్తులు

చేర్యాల, ఏప్రిల్ 27: కొమురవెల్లి మల్లికార్జున స్వామి క్షేత్రంలో భక్తుల సందడి నెలకొన్నది. ఆదివారం స్వామివారిని సుమారు 10 వేల మంది భక్తులు దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నట్లు ఆలయ ఈవో అన్నపూర్ణ తెలిపారు. శనివారం సాయంత్రం నుంచే కొమురవెల్లి మల్లన్న క్షేత్రానికి చేరుకున్న భక్తులు ఆదివారం స్వామివారిని దర్శించుకోవడంతో పాటు అభిషేకాలు, పట్నాలు, అర్చన, ప్రత్యేక పూజలు, ఒడి బియ్యం, కేశఖండన, గంగరేగుచెట్టు వద్ద ముడుపులు కట్టడం వంటి మొక్కులు చెల్లించుకున్నారు. మరికొందరు భక్తులు స్వామివారి నిత్య కల్యాణోత్సవంలో పాల్గొన్నారు. కొండపైన ఉన్న ఎల్లమ్మను దర్శించుకోవడంతో పాటు మట్టి పాత్రలతో అత్యంత భక్తిశ్రద్ధలతో బోనం తయారు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. మరికొందరు రాతిగీరల వద్ద ప్రదక్షిణలు, కోడెల స్తంభం వద్ద కోడెలు కట్టి పూజలు చేశారు. ఆలయ ఏఈవో శ్రీనివాస్, ప్రధానార్చకుడు మహాదేవుని మల్లికార్జున్, సూపరింటెండెంట్లు శ్రీరాములు, సురేందర్‌రెడ్డి, పాలక మండలి సభ్యులు, సిబ్బంది, అర్చకులు, ఒగ్గు పూజారులు భక్తులకు సేవలందించారు.

## పహల్గాం ఘటనపై ఆలయ వర్గాల నిరసన

చేర్యాల, ఏప్రిల్ 27: కశ్మీరులోని పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రవాదులు దాడి చేసి 26 మందిని హతమార్చడం హేయమైన చర్యగా మల్లన్న ఆలయ ఈవో అన్నపూర్ణ అభివర్ణించారు. పహల్గాంలో జరిగిన ఉగ్రదాడికి నిరసిస్తూ ఆదివారం కొమురవెల్లి ఆలయ ఈవో ఆధ్వర్యంలో ఉద్యోగులు, అర్చకులు, ఒగ్గుపూజారులు రాజగోపురం వద్ద ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎస్సైరాజు, ఆలయ ఏఈవో బుద్ధి శ్రీనివాస్, పర్యవేక్షకులు శ్రీరాములు, సురేందర్‌రెడ్డి, ఆలయ ప్రధానార్చకుడు మహాదేవుని మల్లికార్జున్, ఒగ్గు పూజారుల సంఘం అధ్యక్షుడు బొద్దుల కనకయ్య, ఎలక్ట్రికల్ ఏఈ భాస్కర్‌రావు, అన్ని విభాగాల ఉద్యోగులు, సిబ్బంది, అర్చకులు, ఒగ్గు పూజారులు పాల్గొన్నారు.


ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేస్తున్న ఆలయ ఈవో, ఎస్సై, ఆలయవర్గాలు

## పురుగుల మందు తాగి యువకుడి ఆత్మహత్య

మద్దూరు(ధూళిమిట్ట), ఏప్రిల్ 27: పురుగుల మందు తాగి యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన మద్దూరు మండలంలోని గాగిళ్లాపూర్‌లో చోటుచేసుకుంది. ఎస్సై షేక్ మహబూబ్ తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన బోడపట్ల బాలరాజు(29) వ్యవసాయ కూలీ పనులు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు. ఐదేండ్లుగా బాలరాజుకు కుటుంబసభ్యులు పెండ్లి సంబంధాలు చూస్తున్నప్పటికీ కుదరకపోవడంతో మానసికంగా కుంగిపోయి మద్యానికి బానిసయ్యాడు. ఈ నెల 23న అతడి తమ్ముడు బోడపట్ల రాజేందర్ పెండ్లి కావడంతో మనస్తాపానికి గురై శనివారం రాత్రి తన వ్యవసాయ బావి వద్దకు వెళ్లి పురుగుల మందు తాగాడు. అపస్మారక స్థితిలో పడిఉన్న బాలరాజు ను కుటుంబ సభ్యులు చికిత్స నిమి త్తం చేర్యాల సర్కారు దవాఖానకు తరలించగా అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు. మృతుడి తల్లి అంజమ్మ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.


బాలరాజు(ఫైల్)

## పొట్లపల్లిలో పోలీసుల కనువిప్పు

హుస్నాబాద్‌రూరల్, ఏప్రిల్ 27: మండలంలోని పొట్లపల్లిలో శనివారం రాత్రి పోలీసులు కనువిప్పు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హుస్నాబాద్ ఏఎస్సై మణెమ్మ మాట్లాడుతూ గ్రామాల్లో మూఢనమ్మకాలు నమ్మవద్దని సూచించారు. మంత్రాలు, తంత్రాలు అంటూ ఎవరైనా గ్రామాల్లో సంచరిస్తే తమకు సమాచారం ఇవ్వాలన్నారు. క్షణికావేశానికి పోయి జీవితాలను నాశనం చేసుకోవద్దన్నారు. సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని, బ్యాంకు వివరాలు అడిగితే చెప్పవద్దన్నారు. గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, దీని వల్ల నేరాలు జరిగినప్పుడు నిందితులను తొందరగా పట్టుకునే అవకాశం ఉంటుందన్నారు. కార్యక్రమంలో పోలీసు కళాబృందం సభ్యులు బాలు, రాజు, తిరుమల, శంకర్‌బాబు, సౌమ్య, భాస్కర్, అరుణ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.


చేర్యాల: బీఆర్ఎస్ జనగామ కార్యాలయంలో జెండా ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి


సిద్దిపేట: బీఆర్ఎస్ జెండాను ఆవిష్కరిస్తున్న దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి


సిద్దిపేట: భారత్‌నగర్‌లో గులాబీ జెండాను ఆవిష్కరిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ కడవేర్గు మంజులారాజనర్సు


ముట్రాజ్‌పల్లిలో జెండా ఊపి బస్సును ప్రారంభిస్తున్న నియోజకవర్గ ఇన్‌చార్జి వంటేరు ప్రతాప్‌రెడ్డి


సిద్దిపేట: వరంగల్ జిల్లా ఎల్కతుర్తి సభకు వెళ్లే వారికి తాగునీరు అందిస్తున్న కౌన్సిలర్ వంగ తిరుమల్‌రెడ్డి


ప్రజ్ఞాపూర్‌లో జెండావిష్కరణలో పాల్గొన్న గజ్వేల్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌చార్జి వంటేరు ప్రతాప్‌రెడ్డి, బీఆర్ఎస్ శ్రేణులు


హుస్నాబాద్‌టౌన్: 15వ వార్డులో బీఆర్ఎస్ జెండా ఆవిష్కరణలో పాల్గొన్న మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ ఆకుల రజితావెంకన్న

## రజతోత్సవ సంబురం

బీఆర్ఎస్ రజతోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం నాయకులు, కార్యకర్తలు జెండా పండుగను జరుపుకొన్నారు. గ్రామాలు, మున్సిపాలిటీల్లో గులాబీ జెండాలను ఆవిష్కరించారు. వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో జరిగిన బీఆర్ఎస్ రజతోత్సవ సభకు జిల్లా నుంచి బైక్‌లు, కార్లు, బస్సుల్లో స్వచ్ఛందంగా తరలివెళ్లారు.

– సిద్దిపేట జిల్లా నెట్‌వర్క్, నమస్తే తెలంగాణ, ఏప్రిల్ 27


హుస్నాబాద్‌టౌన్: పట్టణంలోని 20వ వార్డులో బీఆర్ఎస్ జెండా ఆవిష్కరణలో మాజీ జడ్పీ వైస్ చైర్మన్ రాజిరెడ్డి, మాజీ కౌన్సిలర్ సుప్రజ తదితరులు



చెట్లనర్సంపల్లి నుంచి వరంగల్ సభకు వెళ్తున్న పార్టీ శ్రేణులు


సిద్దిపేట రంగధాంపల్లి చౌరస్తా వద్ద భారీగా ట్రాఫిక్ జామ్


జగదేవపూర్: తీగుల్‌లో జెండావిష్కరణ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు


మిరుదొడ్డి నుంచి వరంగల్ జిల్లా ఎల్కతుర్తికి తరలివెళ్తున్న బీఆర్ఎస్ నాయకులు


కొమురవెల్లి: రజతోత్సవ సభకు తరలివెళ్తున్న బీఆర్ఎస్ నేతలు


అక్కన్నపేట: వరంగల్‌కు తరలివెళ్తున్న బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు


ములుగు: బీఆర్ఎస్ జెండాను ఎగురవేస్తున్న పార్టీ శ్రేణులు


సిద్దిపేట టౌన్: 33 వార్డులో బీఆర్ఎస్ జెండాను ఆవిష్కరిస్తున్న నేతలు


కొండపాక: తిమ్మారెడ్డిపల్లి నుంచి సభకు వెళ్తున్న బీఆర్ఎస్ నాయకులు


సిద్దిపేట బీజేఆర్ చౌరస్తాలో భారీగా ట్రాఫిక్ జామ్


మర్కూక్: పాములపర్తి నుంచి వరంగల్ సభకు వెళ్తున్న బీఆర్ఎస్ నాయకులు


వర్గల్: వరంగల్ సభకు తరలివెళ్తున్న మైలారం నాయకులు


నంగునూరు: బీఆర్ఎస్ జెండావిష్కరణలో నాయకులు


బెజ్జంకి: బీఆర్ఎస్ రజతోత్సవ సభకు తరలివెళ్తున్న నాయకులు


చేర్యాల: ఆకునూరులో జెండాఊపి బస్సును ప్రారంభిస్తున్న ఏఎంసీ మాజీ చైర్మన్ సుంకరి మల్లేశంగౌడ్


తొగుట: వెంకట్రావ్‌పేట నుంచి వరంగల్ సభకు వెళ్తున్న బీఆర్ఎస్ శ్రేణులు


మద్దూరు: లద్నూర్ నుంచి బీఆర్ఎస్ సభకు తరలివెళ్తున్న నాయకులు


చేర్యాల: వరంగల్ సభకు తరలివెళ్తున్న చేర్యాల పట్టణ నాయకులు


ధూళిమిట్ట: కొండాపూర్ నుంచి సభకు వెళ్తున్న బీఆర్ఎస్ నాయకులు


రాయపోల్ నుంచి వరంగల్‌కు వెళ్తున్న బీఆర్ఎస్ నాయకులు



నారాయణరావుపేట : గుర్రాలగొందిలో బీఆర్ఎస్ జెండా ఆవిష్కరణ


కోహెడ: ఎల్కతుర్తి సభకు తరలివెళ్తున్న ధర్మసాగర్‌పల్లి గ్రామస్తులు

## యూజీడీని శుభ్రం చేసిన పారిశుధ్య కార్మికులు

నమస్తే తెలంగాణ ఎఫెక్ట్

గజ్వేల్, ఏప్రిల్ 27: గజ్వేల్ మున్సిపల్ పరిధిలోని ముట్రాజ్‌పల్లి మార్గంలో యూజీడీ నుంచి మురుగు నీరు ఉబికివస్తూ రోడ్డుపై చేరింది. దీంతో దుర్గంధం వెదజల్లుతున్న కథనానికి స్పందించిన మున్సిపల్ అధికారులు జెట్టింగ్ మిషన్ సాయంతో శుభ్రం చేయించారు. కొద్ది రోజులుగా మురుగునీరు రోడ్డుపై పారుతుండటంతో పట్టణ వాసులు ఇబ్బందులు పడ్డారు.


యూజీడీని శుభ్రం చేస్తున్న పారిశుధ్య కార్మికులు

## ప్రొఫెసర్ జయశంకర్‌కు ఘన నివాళి



సిద్దిపేట కమాన్, ఏప్రిల్ 27: బీఆర్ఎస్ రజతోత్సవాల సందర్భంగా సిద్దిపేటలో ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు మచ్చ వేణుగోపాల్‌రెడ్డితో పాటు ఎల్లు రవీందర్‌రెడ్డి, కౌన్సిలర్లు వజీర్, సాయిగౌడ్, బీఆర్ఎస్ నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. ముస్తాబాద్ చౌరస్తా వద్ద బీఆర్ఎస్ జెండాను ఆవిష్కరించారు.

## మేడేను జయప్రదం చేయాలి

గజ్వేల్, ఏప్రిల్ 27: మేడేను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎల్లయ్య పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఆదివారం రాణే కంపెనీ వర్కర్స్ యూనియన్ సమావేశంలో ఆయన మాట్లాడారు. మే 20 దేశవ్యాప్తంగా సార్వత్రిక సమ్మె చేయడం జరుగుతుందని, అన్ని కార్మిక సంఘాలు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. రాణే కంపెనీలో మే 7నజరిగే గుర్తింపు ఎన్నికల్లో సీఐటీయూని గెలిపించాలన్నారు. అంతకుముందు మేడే కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో యునియన్ కార్యదర్శి వేణుగోపాల్, అధ్యక్షుడు భిక్షపతి పాల్గొన్నారు.

కరపత్రాలను ఆవిష్కరిస్తున్న నాయకులు

## అపూర్వ సమ్మేళనం

చేర్యాల, ఏప్రిల్ 27: మండలంలోని వీరన్నపేట ఉన్నత పాఠశాలలో 2004-2005లో టెన్త్ చదువుకున్న విద్యార్థులు 20 ఏండ్ల అనంతరం ఆదివారం పాఠశాలలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకొన్నారు. ఈ సందర్భంగా పాఠాలు బోధించిన టీచర్లకు విద్యార్థులు శాలువాలు కప్పి జ్ఞాపికలు అందించి సన్మానించారు.


వీరన్నపేటలో 2004-05 పూర్వ విద్యార్థుల సమ్మేళనం

## కేంద్రం కాల్పులను విరమించాలి

సిద్దిపేట టౌన్, ఏప్రిల్ 27: కేంద్రం కాల్పులు విరమించి మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని ప్రజా సంఘాల నేతలు కోరారు. సిద్దిపేట ప్రెస్‌క్లబ్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. దండకారణ్యంలో ఆపరేషన్ కగార్‌ను తక్షణమే ఆపివేయాలన్నారు. ఆదివాసీలపై జరుగుతున్న మారణహోమం, దాడులను నిలిపివేసి మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలన్నారు. దేశ సంపదను కాపాడుకోవడం కోసం ఆదివాసీలకు మద్దతుగా ప్రతిఒక్కరూ ముందుకు రావాలని కోరారు. సమావేశంలో సత్తయ్య, నరసింహులు, భూపతి, శ్రీనివాస్, భాస్కర్, రాములు, చంద్రభాను, నర్సింహులు పాల్గొన్నారు.